TELANGANA RISING 2047


# T-SAT టైమ్స్


E-Magazine from T-SAT NETWORK

అక్టోబర్ 2025

Vol. VII, Issue 46



















టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

T-SAT
టైమ్స్
E-Magazine from T-SAT NETWORK

TSAT.TV
OCTOBER 2025
Vol. VII, Issue 46
http:softnet.telangana.gov.in



## ఇ-మ్యాగజైన్



మనిషి ప్రాథమిక అవసరాల్లో ముఖ్యమైనది ఆహారం. జనాభా పెరుగుదల, కరువుకాటకాలు, ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు, జీవ ఇంధనాలకై ఆహార ధాన్యాల వినియోగం, లాభదాయకమైన వాణిజ్య పంటలపై మోజు... ఆహారోత్పత్తులకు ప్రతిబంధకాలు. ధరల పెరుగుదల, ఆహార సంక్షోభం, ఆర్థికమాంద్యం అన్నీ కలిసి ప్రపంచంలో అన్నార్తుల సంఖ్యను అత్యధిక స్థాయిలో పెంచుతున్నాయి. రాబోయే కాలంలో ఆహారోత్పత్తి కంటే పెరగబోయే జనాభా అవసరాల దృష్ట్యా ప్రకృతి వనరులను రక్షించుకోవలసిన ఆవశ్యకతతో పాటు సంప్రదాయేతర ఆహారాన్ని అలవాటు చేసుకోవలసిన అవసరముంది. ప్రజలు ఆర్థిక లేమితో ఉన్నప్పుడు ఆయా దేశాల పాలకులు, ప్రభుత్వాలు తగిన ప్రణాళికలతో ఆహార భద్రతకు కృషి చేయాలి. సమాజంలో మానవులు తమకు అవసరమైన ఆహారార్జనను సంపాదించుకునే వీలు లేని ప్రదేశాలింకా ఉండడం మన అభివృద్ధికి అవమానం. నిత్యం ఉపయోగించే కొన్ని కూరగాయల ధరలు పెరిగినా కూడా వాటిని మానేయలేనంతగా అలవాటుపడ్డ ప్రజలు నిజంగా ఆహార సమస్య వస్తే తట్టుకోగలరా? ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి యొక్క ఫుడ్ అండ్ ఎగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఆకలిపై సమిష్టి పోరు జరపాలని పిలుపునిచ్చింది. అందుకోసం ప్రతీ యేటా అక్టోబరు 16న జరుపుకునే ప్రపంచ ఆహార దినోత్సవానికి మన మద్దతు అవసరం.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ: అక్టోబర్ నెల ఇసిసిఇ డే
- ప్రతీ వ్యక్తి తమ వృత్తి, ప్రవృత్తులకు విలువనివ్వాలి: పి వి చలం
- నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలపై ప్రత్యేక తరగతులు
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ అవగాహన పాఠాలు
- ఐబిపిఎస్ – ఆర్ఆర్బి పోటీ పరీక్షల కోసం ప్రత్యేక గైడెన్స్ క్లాసులు
- రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ గ్రూప్ – డి పరీక్షల పై శిక్షణా కార్యక్రమాలు
- లో కాస్ట్ మోడల్ మేకింగ్: ఎలక్ట్రిసిటీ, ఎలక్ట్రోమేగ్నటిజం ప్రయోగాలు
- నిరుద్యోగ యువత కోసం ప్రవేశాలు, ఉద్యోగావకాశాల సమాచారం
- మనోమిత్ర: పిల్లల్లో వీడియో గేమ్స్ వ్యసనం ...?
- ఆరోగ్యమిత్ర: రేబిస్ సోకిన కుక్క, పిల్లి, కోతి మనుష్యులను కరిస్తే?
- రైతుమిత్ర: వానాకాలం వరి పంటలో సస్యరక్షణ చర్యలు
- వచ్చే వారం టి-సాట్ ప్రసారం చేస్తున్న కార్యక్రమాల సమాచారం


## మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ: అక్టోబర్ నెల ఇసిసిఇ డే కార్యకలాపాలు



అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లకు అక్టోబరు నెలకు సంబంధించిన ఇసిసిఇ డే కార్యకలాపాలను ఎలా నిర్వహించాలో వివరించడానికి టి-సాట్ వేదికగా దిశానిర్దేశ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ విస్తరణాధికారిణి, బి. కరుణశ్రీ అన్నారు. అక్టోబరు నెలలో ఇసిసిఇ డే కార్యకలాపాలను పేరెంట్స్ అండ్ అంగన్వాడి టీచర్స్ మీటింగ్ “పేమ్” పేరుతో నిర్వహిస్తున్నట్టుగా వివరించారు. రిలయన్స్ ఫౌండేషన్ సభ్యులు సాయి మద్దిరాల మాట్లాడుతూ ఇసిసిఇ డే కార్యకలాపాలలో తల్లిదండ్రులు ఇరువురిని నిమగ్నం చేయాలని, గడచిన నెలలో ఇచ్చిన ఇంటిపని కృత్యాలను బాగా చేసిన తల్లిదండ్రులను అభినందించాలని, టీచర్స్ ప్రీ స్కూల్ కృత్యాలను చేసి చూపించాలని అన్నారు. ఇసిసిఇ యూనిట్ అధికారిణి జి. విజయలక్ష్మి మాట్లాడుతూ భాషాభివృద్ధి జరగడానికి అభినయ గేయాలు ఏ విధంగా ఉపయోగపడతాయో వివరించారు.

### GENREAL STUDIES

నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న రోజు నుండి ఆయా పరీక్షల సిలబస్ ఆధారంగా అధ్యయనం చేయడానికి, చదవడానికి ప్రయత్నాలు మొదలు పెట్టడం...

Continued on page 04

### IBPS

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో రీజనల్ రూరల్ బ్యాంక్స్ అయిన గ్రామీణ బ్యాంకులలో మొత్తం 950 పోస్టులకు గాను నోటిఫికేషన్ విడిదలైన సంగతి తెలిసిందే. ఐబిపిఎస్...

Continued on page 06

### RRB GROUP - D

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రైల్వే రిక్రూట్మెంట్ పరీక్షలకు దరఖాస్తులు చేసుకున్న ఔత్సాహికులను ఉద్దేశించి పరీక్ష నిర్వహించబోతున్న వివిధ పాఠ్యాంశాలపై...

Continued on page 07

### AROGYAMITHRA

రేబిస్ అనేది జంతువుల ద్వారా సంక్రమించే వ్యాధి అని, ఇది మనిషి నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుందని ఫీవర్ హాస్పిటల్ సీనియర్ రెసిడెంట్ డా. పి. రుచితా రెడ్డి...

Continued on page 10

### RAITHUMITHRA


తెలంగాణలో వరి పంటను సుమారు 60 నుండి 65 లక్షల హెక్టార్లలో అన్ని కాలాలలో సాగు చేస్తున్నారని దానికి గల కారణాలను, ప్రత్యేకత గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డా. ఐ.

Continued on page 11

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## స్ఫూర్తి: రచయిత, డైరెక్టర్ పివి చలంతో ముఖాముఖి





స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా ఆరు నందీ అవార్డులు అందుకున్న రచయిత, డైరెక్టర్ పివి చలంతో ముఖాముఖి కార్యక్రమాన్ని ప్రసారం చేసింది టి-సాట్. ఆ సందర్భంగా చలం మాట్లాడుతూ అవకాశాలు లభించని కాలంలో తాను నాటకాలు వేసేవాడినని అన్నారు. 34 సంవత్సరాల పాటు తాను సేవలందించిన సంస్థలో పనిచేస్తూనే సుమారు వంద నాటకాలు వేశానని పేర్కొన్నారు. భమిడిపాటి రాసిన ఇదేమిటి నాటకం తనకు పేరు తెచ్చిపెట్టిందని అంటారు చలం. దూరదర్శన్ లో 1991 లో తాను చేసిన కాన్ఫ్లిక్ట్ అనే డాక్యుమెంటరీకి, 1993 లో కొత్తమలుపు టెలీఫిలిం కు డైరెక్టరుగా నందీ అవార్డు అందుకున్నానని అన్నారు. ఒక నవల ఆధారంగా తీసిన వసంత సమీరం టెలీఫిలింకు నందీ అవార్డు వచ్చిందని అన్నారు. ప్రతీ వ్యక్తి వృత్తి, ప్రవృత్తులకు విలువనివ్వాలని అంటారు చలం. దూరదర్శన్ లో అడవి బాపిరాజు వ్రాసిన గోన గన్నారెడ్డి, కోణంగి, అంశుమతి నవలల ఆధారంగా అతనిపై చేసిన ఓ డాక్యుమెంటరీకి నందీ అవార్డు వచ్చిందని పేర్కొన్నారు.

## చరిత్రలో ఈ రోజు – అక్టోబర్ 13

- ప్రసిద్ధ సంగీతజ్ఞుడు, ప్రముఖ వైణికుడు చిట్టిబాబు జననం – 1936
- ప్రకృతి విపత్తు తగ్గింపు కోసం అంతర్జాతీయ రోజు
- ప్రపంచ విపత్తు నియంత్రణ దినోత్సవం (యుఎన్)
- ప్రపంచ థ్రోంబోసిస్ డే
- స్వామీ వివేకానందుని శిష్యురాలు, పూర్వాశ్రమంలో మార్గరెట్ ఎలిజబెత్ నోబుల్ అనే పేరుగల సిస్టర్ నివేదిత మరణం – 1911
- అటల్ బిహారీ వాజ్‌పేయి భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు – 1999
- నస్రత్ ఫతే అలీ ఖాన్ (ప్రపంచ ప్రఖ్యాత సంగీతకారుడు) పుట్టినరోజు – 1948
- ప్రముఖ హిందీ సినీ గాయకుడు కిషోర్ కుమార్ మరణం – 1987
- ప్రపంచ గుడ్డు దినోత్సవం (అక్టోబర్ రెండవ శుక్రవారం)

## నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలపై ప్రత్యేక తరగతులు

ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్న జాతీయ ఉపకారం వేతన పరీక్ష ఈ సంవత్సరం నవంబరు 23వ తేదీన జరగనుంది. ఈ పరీక్షలో ప్రతిభ కనబరచిన ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ప్రతీ నెల పన్నెండు వందల రూపాయల చొప్పున ఏటా, నాలుగు సంవత్సరాల పాటు లభించనున్నాయి. ఎన్ఎమ్ఎమ్ఎస్ పోటీ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని టి-సాట్ సుమారు వంద అవగాహన క్లాసులను ప్రసారం చేస్తోంది. అందులో భాగంగా గతవారం గణితం సబ్జెక్టులో క్లాసిఫికేషన్, నంబర్ సిస్టం, ఫైండింగ్ మిస్సింగ్ క్యారక్టర్స్, నంబర్ సిరీస్, క్యాలెండర్ మొదలైన పాఠ్యాంశాలను ఆబ్జెక్టివ్ తరహాలో నిపుణులు బోధించారు. బయాలజీకి సంబంధించి డిఫరెంట్ ఎకోసిస్టమ్స్, బయోడైవర్సిటీ అండ్ ఇట్స్ కన్జర్వేషన్, ద ఏజ్ ఆఫ్ ఎడోలసెన్స్, ప్రొడక్షన్ ఆఫ్ ఫుడ్ ఫ్రం ప్లాంట్స్ అండ్ యానిమల్స్, ఇంకా నాట్ ఫర్ బ్రీథింగ్ అండ్ డ్రింకింగ్ పాఠాలను సమగ్రంగా నిపుణులు వివరించారు.




"లక్ష్యం ఉన్నతమైనదైనప్పుడు ఎంతటి కష్టాన్నైనా స్వీకరించవచ్చు, ఎందుకంటే వచ్చే ప్రతిఫలం అంతే విలువైనది" – సిసిరో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# NMMS

NMMS - SAT (Scholarship) Exam - 2025 | Maths - Number System (Part-2) | T-SAT

NMMS - SAT (Scholarship) Exam - 2025 | Biology - Biodiversity and Its Conservation | T-SAT

NMMS - SAT (Scholarship) Exam - 2025 | Maths - Finding Missing Characters (Part-1) | T-SAT

NMMS - SAT (Scholarship) Exam - 2025 | Biology - The Age of Adolescence | T-SAT

NMMS - MAT (Scholarship) Exam - 2025 | Maths - Finding Missing Characters (Part-2) | T-SAT

NMMS - SAT (Scholarship) Exam - 2025 | Biology - Production of Food from Plants | T-SAT

NMMS - MAT (Scholarship) Exam - 2025 | Maths - Number Series (Part-1) | T-SAT

NMMS - SAT (Scholarship) Exam - 2025 | Biology - Production of Food from Animals | T-SAT

NMMS - MAT (Scholarship) Exam - 2025 | Maths - Number Series (Part-2) | T-SAT

NMMS - SAT (Scholarship) Exam - 2025 | Biology - Not For Breathing - Not For Drinking | T-SAT

NMMS - MAT (Scholarship) Exam - 2025 | Maths - Calendar (Part-1) | T-SAT

NMMS - SAT (Scholarship) Exam - 2025 | Biology - Why do we fall ill ? | T-SAT

## చరిత్రలో ఈ రోజు – అక్టోబర్ 14


- ప్రపంచ ప్రమాణాల దినోత్సవం
- సి.బి.ముతమ్మ మరణం (నేషన్ యొక్క మొదటి మహిళా కెరీర్ దౌత్యవేత్త మరియు మొదటి మహిళా రాయబారి) – 2009
- ప్రొఫెసర్ అమర్త్యసేన్‌కు 1998 ఆర్థిక శాస్త్రానికి నోబెల్ బహుమతి వచ్చింది – 1998
- అస్సాం గణ పరిషత్ స్థాపించబడింది – 1985
- భారత క్రికెట్ క్రీడాకారుడు గౌతమ్ గంభీర్ పుట్టినరోజు – 1981
- గజల్ గాయకుడు, గజల్ శ్రీనివాస్ పుట్టినరోజు – 1966

"నీవు సంతోషంగా ఉండు, దాన్ని నలుగురితో పంచుకో, అదే అసలైన సంతోష రహస్యం" – బుద్ధుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ అవగాహన పాఠాలు

నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న రోజు నుండి ఆయా పరీక్షల సిలబస్ ఆధారంగా అధ్యయనం చేయడానికి, చదవడానికి ప్రయత్నాలు మొదలు పెట్టడం సర్వ సాధారణం. కాని, ఎలాంటి బుక్స్ చదవాలి, బాగా చెప్పే కోచింగ్ సెంటర్లు ఏమేటి? మొదలైన సందేహాలు అనేకం వారిలో కలుగుతుంటాయి. అలాంటి ఔత్సాహికుల కోసం ప్రత్యేకంగా అన్ని పరీక్షలకు తగిన సిలబస్ ప్రకారం కార్యక్రమాలను రూపొందించి జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎక్జామ్స్ పేరుతో ప్రసారం చేస్తున్నది టి-సాట్. పరీక్షల్లో వచ్చే ప్రశ్నలు ఎలాంటివి, వాటికి సమాధానాలు ఏ రీతిలో ఇవ్వాలో ఉదాహరణలతో సహా ఈ శిక్షణా కార్యక్రమాల్లో ఉంటాయి. గత వారం ప్రసారాలలో సైన్స్ అండ్ టెక్నాలజీ, తెలంగాణ ఉద్యమం, ఇండియన్ జాగ్రఫీ, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ అంశాలలో వివిధ పాఠాలను నిపుణులు వివరించారు. ఔత్సాహికులను దృష్టిలో పెట్టుకొని యూట్యూబ్ లో, టి-సాట్ యాప్ లో నిక్షిప్తం చేసిన ఆయా శిక్షణా పాఠాలను అనుకూలమైన సమయంలో అధ్యయనం చేయగలరు.




# GENERAL STUDIES

| |
|---|
| General Science - Science & Technology - Digital India \| General Studies for All Competitive Exams |
| Telangana Movement - ఫజల్ అలీ కమిటీ ఏర్పాటు-నివేదిక (Part-2) \| General Studies for All CE |
| Indian Geography - Agriculture (వ్యవసాయం) (Part-2) \| General Studies for All Competitive Exams |
| Quantitative Aptitude - Arithmetic - Pipes and Cistern (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Pipes and Cistern (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| General Science - Science & Technology - Space Sector (Part-1) \| GS for All Competitive Exams |
| Telangana Movement - Telangana Pranthiya Committee \| General Studies For All CE \| T-SAT |
| Indian Geography - Demography (జనాభా) (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science - Science & Technology - Space Sector (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| Indian Geography - Demography (జనాభా) (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - పెద్ద మనుషుల ఒప్పందం (Pedda Manushula Oppandam) \| General Studies For All CE |
| Quantitative Aptitude - Arithmetic - Works and Wages (Part-1) \| GS for All Competitive Exams |
| Quantitative Aptitude - Arithmetic - Works and Wages (Part-2) \| GS for All Competitive Exams |
| General Science - Science & Technology - Space Sector (Part-3) \| General Studies for All CE \| T-SAT |

"ఉత్తమ వ్యక్తి ఆలోచనలు ఎప్పుడూ వృథాకావు" — గాంధీజీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

| |
|---|
| Telangana Movement - 1969 Udyamaniki Karanalu & Gamanam \| General Studies for All Competitive Exams |
| Geography - Disaster Management - Concept of Disaster Management \|\| General Studies for All CE |
| General Science - Science&Technology - Space Sector (P-4)(అంతరిక్ష రంగం) \|General Studies for All CE |
| Telangana Movement - 1969 ఉద్యమంలో వివిధ వర్గాల పాత్ర \| General Studies for All Competitive Exams |
| General Science - Science&Technology - Space Sector (P-5)(అంతరిక్ష రంగం) \|General Studies for All CE |
| Quantitative Aptitude - Arithmetic - Time And Distance (Part-1) \| GS for All Competitive Exams |
| Telangana Movement - Mulki Nibandhanalapai Court Tirpulu \| General Studies for All Competitive Exams |
| Geography- Disaster Management- ప్రపంచములో విపత్తులు సమీక్ష(పార్ట్-2) \| GS for All Competitive Exams |
| Quantitative Aptitude - Arithmetic - Time And Distance (Part-2) \| GS for All Competitive Exams |
| General Science - Science & Technology-Space Sector (అంతరిక్ష రంగం)(P-6) \|General Studies for All CE |
| Telangana Movement - Jai Andhra Movement \| General Studies For All Competitive Exams \| T-SAT |
| Geography- Disaster Management - Tsunami - Karanalu & Prabhavalu \| General Studies for All CE |

## చరిత్రలో ఈ రోజు – అక్టోబర్ 15

- అంతర్జాతీయ గ్రామీణ మహిళా దినోత్సవం (UNO)
- గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే / ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం
- భారత దేశపు మాజీ రాష్ట్రపతి ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ జననం – 1931
- ప్రపంచ వైట్ కేన్ డే / ప్రపంచ తెలుపు చెరకు దినోత్సవం
- భారతీయ అధ్యాత్మిక గురువు, షిర్డీ సాయిబాబా మరణం – 1918
- మొదటి విమానయాన సంస్థ 'టాటా ఎయిర్‌లైన్స్' టాటా ప్రారంభించింది – 1932
- మొఘల్ చక్రవర్తి అక్బర్ సింధు ప్రాంతంలోని అమర్‌కోట్‌లో జన్మించాడు – 1542
- ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యుడు వెంపటి చినసత్యం జననం – 1929

"మనిషికి తృప్తి తన సంపద విషయంలో ఉండొచ్చుగానీ విజ్ఞానం విషయంలో ఉండకూడదు" – సర్వేపల్లి

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఐబిపిఎస్ – ఆర్ఆర్బి పోటీ పరీక్షల కోసం ప్రత్యేక గైడెన్స్ క్లాసులు





తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో రీజనల్ రూరల్ బ్యాంక్స్ అయిన గ్రామీణ బ్యాంకులలో మొత్తం 950 పోస్టులకు గాను నోటిఫికేషన్ విడిదలైన సంగతి తెలిసిందే. ఐబిపిఎస్ “ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పెర్సనల్” నిర్వహిస్తున్న పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ శిక్షణా తరగతులను రూపొందించి ప్రసారం చేస్తోంది. ప్రతీరోజు నిపుణ, విద్య ఛానళ్ళలో టెలికాస్ట్ చేసిన గతవారం కార్యక్రమాలను సమీక్షిద్దాం. న్యూమెరికల్ ఎబిలిటీకి సంబంధించి నంబర్ సిస్టం (సంఖ్యా వ్యవస్థ) ఐదు భాగాలు, యావరేజ్ రెండు భాగాలు ప్రసారం కాగా, కంప్యూటర్ నాలెడ్జ్ కు సంబంధించిన డాటాబేస్ బేసిక్స్, కంప్యూటర్ లాంగ్వేజ్ “కంప్యూటింగ్”, హిస్టరీ ఆఫ్ మెమొరీ, హార్డ్ వేర్, నెట్వర్కింగ్ అండ్ కమ్యూనికేషన్, సాఫ్ట్ వేర్, ఎమ్ఎస్ ఆఫీస్ అండ్ పవర్ పాయింట్ల గురించి సమగ్ర విశ్లేషణ చేశారు పాఠ్యాంశ నిపుణులు.

| IBPS |
| --- |
| IBPS Crash Course - Quantitative Aptitude - Number System (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Database Basics \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Computer Languages & Computing \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Number System (Part-3) \| T-SAT |
| IBPS Crash Course - History of Computers - History and Memory \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Number System (Part-4) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Number System (Part-5) \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Computer Hardware & Input, Output Devices \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Number System (Part-6) \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Networking and Communication \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Average (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Computer Software \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Average (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Computer Aptitude - Computer Network\| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Ms Office - Ms Power Point \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ గ్రూప్ – డి పరీక్షల పై శిక్షణా కార్యక్రమాలు




దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రైల్వే రిక్రూట్మెంట్ పరీక్షలకు దరఖాస్తులు చేసుకున్న ఔత్సాహికులను ఉద్దేశించి పరీక్ష నిర్వహించబోతున్న వివిధ పాఠ్యాంశాలపై కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేస్తోంది టి-సాట్ నెట్వర్క్. గత వారం జరిగిన కార్యక్రమాలలో జనరల్ నాలెడ్జ్, లాజికల్ రీజనింగ్, ఇండియన్ పాలిటీ, ఇండియన్ హిస్టరీ పాఠ్యాంశాలను నిపుణులు బోధించారు. సరస్సులు, సమ్మిట్స్ అండ్ వెన్యూస్, ట్రైబ్స్ ఆఫ్ ఇండియా, ఇండియాకు గల అంతర్జాతీయ సరిహద్దులు మొదలైనవి జనరల్ నాలెడ్జ్ లో నిపుణులు బోధించారు. లాజికల్ రీజనింగులో భాగంగా స్టేట్మెంట్స్, డెసిజన్ మేకింగ్, అనాలజీ, అల్ఫాబెట్ నంబర్ టెస్ట్, కోడింగ్ అండ్ డీకోడింగ్ వంటి అంశాలను వివరించారు. ఇండియన్ పాలిటీకి సంబంధించిన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లెజిస్లేటివ్ ప్రొసిడ్యూర్, స్టేట్ లెజిస్లేచర్, రాజ్యాంగ పరిపాలన అంశాలు ప్రసారమయ్యాయి. హిస్టారీలో మౌర్య సామ్రాజ్యం, మౌర్యుల అనంతర యుగం, పుష్యభూపతి, గుప్త సామ్రాజ్యాల గురించి నిపుణులు వివరించారు.


## RRB GROUP - D 2025

| |
|---|
| RRB Group - D \| General Knowledge - Lakes and Ramsar Sites \| T-SAT |
| RRB Group - D \| Logical Reasoning - Statements Conclusion (ప్రకటనలు - తీర్మానాలు) \| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Composition of Parliament & President (Part-1) \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient) - Mourya Empire (మౌర్య సామ్రాజ్యం) (Part-2) \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient) - Mourya Empire (మౌర్య సామ్రాజ్యం) (Part-3) \| T-SAT |
| RRB Group - D \| General Knowledge - Awards and Honours \| T-SAT |
| RRB Group - D \| Reasoning (Verbal Reasoning) - Decision Making \| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - President and Vice President (Part-2) \| T-SAT |
| RRB Group - D \| General Knowledge - Summits & Venues \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning - Analogy \| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Devices Used In Parliament \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient) - Post Mauryan Era (మౌర్యుల అనంతర యుగం) (Part-1) \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient) - Post Mauryan Era (మౌర్యుల అనంతర యుగం) (Part-2) \| T-SAT |
| RRB Group - D \| General Knowledge - Tribes of India \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning - Alphabet & Number Test \|\| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| |
|---|
| RRB Group D - Indian Polity & Constitution - Legislative Procedure \| T-SAT |
| RRB Group - D \| General Knowledge - International Boundaries of India \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning – Coding & Decoding (Part-1) \| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - State Legislature \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient) - Pushyabhuti Dynasty (పుష్యభూతి వంశం) \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning – Coding & Decoding (Part-2) \| T-SAT |
| RRB Group - D \| General Knowledge - Trade Agreements of India (వాణిజ్య ఒప్పందాలు) \| T-SAT |
| RRB Group D - Governance (Public Administration) - Rajyangathaa Paripaalana (Part-1) \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient) - Gupta Empire (గుప్త సామ్రాజ్యం) (Part-1) \| T-SAT |
| RRB Group D - Governance (Public Administration) - Rajyangathaa Paripaalana (Part-2) \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient) - Gupta Empire (గుప్త సామ్రాజ్యం) (Part-2) \| T-SAT |
| RRB Group - D \| International Relations - Foreign Policy of India (భారత విదేశాంగ విధానం) \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning – Coding Asamanathalu (కోడింగ్ అసమానతలు) \| T-SAT |
| RRB Group D - Governance (Public Administration) - Rajyangathaa Paripaalana (Part-2) \| T-SAT |

## లో కాస్ట్ మోడల్ మేకింగ్: ఎలక్ట్రిసిటీ, ఎలక్ట్రోమేగ్నటిజం ప్రయోగాలు




పనికిరాని, ఇంటి పరిసర ప్రాంతాలలో, అలాగే తక్కువ ధరలకు లభ్యమయ్యే వస్తువులతో ప్రయోగాలు చేసి విద్యార్థులలో ఉత్సుకతను పెంపొందించేలా రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ, నవమ్, అగస్త్యా ఇంటర్నేషనల్ సంస్థలు కలసి ఇన్నోవేటివ్ కార్యక్రమాలను రూపొందిస్తున్నాయి. ఇవి టి-సాట్ వేదికగా ప్రతీ శుక్రవారం ఉదయం పది గంటలకు నిపుణ ఛానల్ లో ప్రసారం అవుతున్నాయి. ఈ శుక్రవారం ఎలక్ట్రిసిటీ, ఎలక్ట్రోమేగ్నటిజం ప్రయోగాలను చేపట్టింది. అగస్త్య సంస్థ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ప్రయోగాలను ప్రవళిక, వర్షిణి విద్యార్థిణులకు ప్రత్యక్షంగా చేసి చూపించారు. ముందుగా స్ట్రా పైపులను, గుండె సూదిని తీసుకుని స్టాటిక్ కరెంట్ ఎలా ఏర్పడుతుందో నేర్పించారు. మరో ప్రయోగంలో ప్లాస్టిక్ బాటిల్, రాగితీగ, టిస్స్యూ పేపర్లను ఉపయోగించి స్టాటిక్ కరెంట్ ఉత్పత్తి చేశారు. స్టాటిక్ కరెంట్ కు ఉరుములు, మెరుపులు ఉదాహరణలుగా పేర్కొన్నారు. ఇంకా మరికొన్ని ప్రయోగాలలో విద్యుత్ మోటార్ పనిచేసే విధానాన్ని పిల్లలకు నేర్పించారు.

“ఓటమి ఎరుగని వ్యక్తికన్నా విలువలతో జీవించే వ్యక్తి మిన్న” – ఐన్‌స్టీన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# నిరుద్యోగ యువత కోసం ఉద్యోగావకాశాల సమాచారం

## ఉద్యోగాలు :

- ఆర్మర్డ్ వెహికల్స్ నిగమ్ లిమిటెడ్ లో జూనియర్ టెక్నీషియన్ పోస్టులు
- నేషనల్ స్కిల్ ట్రెయినింగ్ ఇన్స్టిట్యూట్ లో కంప్యూటర్ సాఫ్ట్వేర్ అప్లికేషన్, సర్వేయర్, ఫిట్టర్, ప్లంబర్ తదితర పోస్టులు
- ఇంజినీరింగ్ ప్రాజెక్ట్ ఇండియా లిమిటెడ్ లో గ్రేడ్-2 మేనేజర్ పోస్టులు
- బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ స్పోర్ట్స్ కోటాలో కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ) పోస్టులు
- ఇంజిన్ ఫ్యాక్టరీ ఆవడిలో జూనియర్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ తదితర పోస్టులు
- ఎలక్ట్రానిక్స్ అండ్ మెకానికల్ ఇంజినీర్స్ లో జూనియర్ టెక్నికల్ ట్రెయినింగ్ ఇన్ స్ట్రక్టర్, స్టెనోగ్రాఫర్, వాషర్ మ్యాన్ తదితర పోస్టులు
- ప్రభుత్వ సంస్థ రైట్స్ లిమిటెడ్ లో సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు
- నవరత్న కంపెనీ సెంట్రల్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్ లో జూనియర్ పర్సనల్ అసిస్టెంట్ జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో ఆఫీసర్ ట్రెయినీ పోస్టులు
- ప్రభుత్వ సంస్థ ఎంవోఐఎల్ లిమిటెడ్ లో ఎలక్ట్రీషియన్, మెకానిక్ కమ్ ఆపరేటర్, బ్లాస్టర్ పోస్టులు
- శ్యామా ప్రసాద్ ముఖర్జీ పోర్ట్ లో అసిస్టెంట్ మేనేజర్, సీనియర్ హైడ్రోగ్రాఫర్, సీనియర్ అసిస్టెంట్ తదితర పోస్టులు
- ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీలో టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్ పోస్టులు
- సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో అడిషనల్ జనరల్ మేనేజర్, మేనేజర్, డిప్యూటీ మేనేజర్ పోస్టులు
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మేనేజర్ పోస్టులు
- ముంబై – సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియాలో గ్రేడ్-ఏ అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు
- బ్యాంక్ ఆఫ్ బరోడాలో మేనేజర్, సీనియర్ మేనేజర్ తదితర పోస్టులు
- డెహ్రాడున్ – ఇండియన్ మిలిటరీ అకాడమీ జూలై – 2026 లో ప్రారంభమయ్యే 143వ టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్సులో అవివాహిత పురుష అభ్యర్థుల ప్రవేశాలు
- చిత్తూరు – డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీస్ లో మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్ తదితర పోస్టులు
- న్యూఢిల్లీ – ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ లో ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- భువనేశ్వర్ – సీఎస్ఐఆర్ - ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్ అండ్ మెటీరియల్ టెక్నాలజీలో సైంటిస్ట్, సీనియర్ సైంటిస్ట్ తదితర పోస్టులు
- న్యూఢిల్లీ – రైల్వే వికాస్ నిగమ్ లిమిటెడ్ లో మేనేజర్ పోస్టులు

## ప్రవేశాలు :

- ఎన్.టి.ఏ - ఆలిండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్ లో ఆరు, తొమ్మిది తరగతుల్లో ప్రవేశాలు



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## చరిత్రలో ఈ రోజు- అక్టోబర్ 16

- ప్రపంచ ఆహార దినోత్సవం
- ప్రపంచ అలెర్జీ అవగాహన దినోత్సవం
- జాతీయ బాస్ డే - 1940
- అంతర్జాతీయ ప్రపంచ వెన్నెముక దినోత్సవం
- ప్రముఖ నృత్య కళాకారిణి, సినీ నటి హేమమాలిని జన్మదినం – 1948

### మనోమిత్ర: పిల్లల్లో వీడియో గేమ్స్ వ్యసనం...?




వీడియో గేమ్స్ ఎక్కువగా ఆడటం వలన అనేక ఆరోగ్య సమస్యలు సంభవిస్తాయని కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ డా. దేవికా రాణి తెలియజేశారు. గురువారం టి-సాట్ నెట్వర్క్ నిర్వహించిన మనోమిత్ర ప్రత్యక్ష కార్యక్రమంలో "పిల్లల్లో వీడియో గేమ్స్ వ్యసనం" అనే అంశంపై డా. దేవికా రాణి మాట్లాడుతూ పిల్లలు మొబైల్ గేమ్స్ పట్ల వ్యామోహం ఏ సంవత్సరం నుండి అలవాటు అవుతాయో తెలియజేస్తూ, దానికి గల కారణాలను వివరించారు. సాధారణ గేమ్స్ కు, మొబైల్ గేమ్స్ కు మధ్య గల తేడా ఏమిటో వివరిస్తూ, WHO మొబైల్ గేమ్స్ ఒక వ్యాధిగా పరిగణించారని పేర్కొన్నారు. పిల్లలను తల్లిదండ్రులు పట్టించుకోకపోవడం, సమయాన్ని కేటాయించక పోవడంతో మొబైల్ గేమ్స్ కు అలవాటు అవుతున్నారని తెలిపారు. పిల్లలు వీడియో గేమ్స్ కు ఎలా వ్యసనం అవుతున్నారు, వీడియో గేమ్స్ అలవాట్లను ఎలా తగ్గించుకోవాలో, ఎలాంటి జాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకోవాలో వివరించారు

## చరిత్రలో ఈ రోజు – అక్టోబర్ 17

- అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం
- ప్రపంచ ట్రామా డే
- మదర్ థెరిసా శాంతి నోబెల్ బహుమతి స్వీకరించిన రోజు (1979)
- కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా తాష్కెంట్‌లో స్థాపించబడింది (1920)
- స్వాతంత్ర్య సమరయోధుడు ఆర్. కె. షణ్ముఖం చెట్టి జయంతి (1892)
- బ్రియాన్ లారా ను అధిగమించి సచిన్ టెండూల్కర్ టెస్ట్‌లలో 11953 అత్యధిక పరుగుల మైలురాయిన దాటిన రోజు (2008)

"అణకువ లేకపోతే అందం కూడా వికారంగానే కనిపిస్తుంది" — చాణక్యుడు

All Rights Reserved, Copyrights ©2019 by SoFTNET

## ఆరోగ్యమిత్ర: రేబిస్ వ్యాధి వలన సమస్యలు–తీసుకోవాల్సిన జాగ్రత్తలు




రేబిస్ అనేది జంతువుల ద్వారా సంక్రమించే వ్యాధి అని, ఇది మనిషి నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుందని ఫీవర్ హాస్పిటల్ సీనియర్ రెసిడెంట్ డా. పి. రుచితా రెడ్డి అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో రేబిస్ సోకిన జంతువులు మనుష్యులను కరిస్తే ఎలాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి, తీసుకోవలసిన జాగ్రత్తలేమిటో వివరించారు. జంతువుల కాటు వలన మనిషి మెదడు, వెన్నుపాము, కాళ్ళు, చేతులకు పక్షవాతం వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువలన జంతువుల కాటుకు గురైన వెంటనే చేయవలసిన ప్రథమ చికిత్సలేమిటి, కాటు వేసిన జంతువు చనిపోతే లేదా కనిపించకపోతే ఏం చేయాలి, కాటు తర్వాత తీసుకోవలసిన పూర్తి రేబిస్ వ్యాక్సిన్ షెడ్యూల్ ఏమిటో సమగ్రంగా డా. రుచిత వివరించారు. పాఠశాలలు, గ్రామీణ ప్రాంతాలలో చేసే అవగాహన కార్యక్రమాలు రేబిస్ నివారణకు ఎలా ఉపయోగపడతాయో కూడా వివరించారు.

## చరిత్రలో ఈ రోజు – అక్టోబర్ 18

- ప్రపంచ మెనోపాజ్ డే
- "ఆపరేషన్ కోకూన్" పేరుతో 2004 లో అటవీ దళపతి వీరప్పన్ కాల్చి చంపబడిన రోజు
- భారతదేశం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ప్రారంభించిన రోజు (2010)
- జేమ్స్ వాట్సన్, ఫ్రాన్సిస్ క్రిక్, మారిస్ వికిన్స్ లకు మెడిసిన్ లో డిఎన్ఎ నిర్మాణానికి గాను 1962 లో నోబెల్ బహుమతి లభించింది.
- బ్రిటీష్ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ వ్యవస్థాపితమైంది (1922)

## రైతుమిత్ర: వానాకాలం వరి పంటలో సస్యరక్షణ చర్యలు




తెలంగాణలో వరి పంటను సుమారు 60 నుండి 65 లక్షల హెక్టార్లలో అన్ని కాలాలలో సాగు చేస్తున్నారని దానికి గల కారణాలను, ప్రత్యేకత గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డా. ఐ. అరుణ శ్రీ తెలియజేశారు. ఈ వారం టి – సాట్ నెట్వర్క్ నిర్వహించే వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొని ప్రస్తుతం వానాకాలం వరి పంటలో సస్యరక్షణ చర్యలు అనే అంశంపై మాట్లాడరు. వాతావరణానికి అనుకూలంగా వరి పంటలో వచ్చే ఉల్లికోడు, దోమ, ఆకు ముడత, ఎలుకల సమస్యలు, విత్తనోత్పత్తి, తెగుళ్ల నివారణ చర్యలు, సస్యరక్షణ యాజమాన్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు సలహాలు, సూచనలు అందించారు. అలాగే తక్కువ పంట కాలం ఉండే నూతన వరి రకాలను ఎంచుకోవాలని తెలుపుతూ, వరి పంటకు అనువైన రసాయన ఎరువులను వాడడం ద్వారా ఎక్కువ లాభం పొందవచ్చన్నారు.

"కష్టాల్ని చూసి పారిపోయేవాడు జీవితంలో ఎప్పటికీ ఆనందంగా ఉండలేడు" — ప్లేటో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

## వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

అక్టోబర్ 22nd Saagu Chattalu

04:00PM – 05:00PM

అక్టోబర్ 23rd MANO MITHRA

04:00PM – 05:00PM

అక్టోబర్ 24th Aarogya Mithra

04:00PM – 05:00PM

అక్టోబర్ 25th Vyavasayam

04:00PM – 05:00PM

అక్టోబర్ 26th Spoorthy

11:00AM – 12:00PM





All Rights Reserved. Copy-

## ప్రత్యేక ప్రసారాలు: నిపుణ

అక్టోబర్ 20th Rythumithra

04:00PM – 05:00PM

అక్టోబర్ 21st Horticulture

04:00PM – 05:00PM

అక్టోబర్ 20 నుంచి అక్టోబర్ 26 వరకు VYAVASAYAM SPECIAL

05:00AM – 06:00AM

అక్టోబర్ 20 నుంచి అక్టోబర్ 26 వరకు

GS FOR ALL COMPETITIVE EXAMS

12:00PM – 01:00PM 03:00PM – 04:00PM

అక్టోబర్ 20 నుంచి అక్టోబర్ 26 వరకు CURRENT AFFAIRS

01:30PM – 02:00PM

అక్టోబర్ 20 నుంచి అక్టోబర్ 26 వరకు DR. BRAOU

02:00PM – 03:00PM

అక్టోబర్ 20 నుంచి అక్టోబర్ 26 వరకు RRB GROUP-D

05:00PM – 05:30PM 05:30PM – 06:00PM

06:00PM – 06:30PM 06:30PM – 07:00PM

అక్టోబర్ 20 నుంచి అక్టోబర్ 26 వరకు IBPS/RRB

07:00PM – 07:30PM 07:30PM – 08:00PM

08:00PM – 09:00PM

## ప్రత్యేక ప్రసారాలు: విద్య

అక్టోబర్ 20 నుంచి అక్టోబర్ 26 వరకు RRB GROUP-D

05:00AM – 05:30AM 05:30AM – 06:00AM

06:00AM – 06:30AM 06:30AM – 07:00AM

అక్టోబర్ 20 నుంచి అక్టోబర్ 26 వరకు IBPS/RRB

07:00AM – 07:30AM 07:00AM – 08:00AM

08:00AM – 09:00AM

అక్టోబర్ 20 నుంచి అక్టోబర్ 26 వరకు SIET

10:00AM - 10:30AM 10:30AM - 11:00AM

12:30PM - 01:00PM 01:55PM - 02:25PM

02:40PM - 03:10PM 03:35PM - 04:05PM

04:10PM - 04:40PM

అక్టోబర్ 20 నుంచి అక్టోబర్ 26 వరకు NMMS

11:00AM - 11:30AM 11:30AM - 12:00PM

అక్టోబర్ 26th AAROGYAMITHRA 11:00AM - 12:00PM

అక్టోబర్ 26th MANOMITHRA 12:00PM – 01:00PM

అక్టోబర్ 20 నుంచి అక్టోబర్ 26 వరకు n DR. BROAU 01:00PM – 01:55PM

అక్టోబర్ 20 నుంచి అక్టోబర్ 26 వరకు CURRENT AFFAIRS

03:10PM – 03:35PM

అక్టోబర్ 20 నుంచి అక్టోబర్ 26 వరకు GS FOR ALL COMPETITIVE EXAMS

05:00PM - 05:30PM 05:30PM - 06:00PM 09:00PM - 09:30PM

09:30PM - 10:00PM

సెప్టెంబర్ 20th Spoorthy 07:00PM – 08:00PM

T-SAT టైమ్స్

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation;
B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe — https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook — https://www.facebook.com/tsatnetwork
Follow us on X — https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET